క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో భీమన్న దేవుని ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఆవిష్కరించారు. చేపూర్‌తోపాటు పెర్కిట్‌లో ఈ నెల 13నుంచి 15 వరకు ఆదివాసీల ఆరాధ్య దైవం భీమన్న దేవుని ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం జిల్లా నాయకులు మూడ అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, నాయకులు మేడిపల్లి గౌతం, మేడిపల్లి గిరీష్ పాల్గొన్నారు.

డీవీకే విగ్రహావిష్కరణ



ఆర్మూర్: పట్టణంలోని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ కార్యాలయంలో శనివారం సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ విగ్రహాన్ని మాస్‌లైన్ కేంద్రకమిటీ సభ్యులు రాంచందర్ ఆవిష్కరించారు. పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతివాద, మితవాద దోరనులకు వ్యతిరేకంగా డీవీకే సైద్ధాంతిక పోరాటం చేశాడన్నారు. నాయకులు ప్రభాకర్, రామకృష్ణ, డీవీకే కుటుంబ సభ్యులు దివ్య, చంద్రశేఖర్‌రెడ్డి, దేవారం పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాల పరిశీలన



మాక్లూర్: మండలంలో కొనసాగుతున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పశుసంవర్ధక పర్యవేక్షణ అధికారి సామిరెడ్డి పరిశీలించారు. మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచలను, సలహాలు చేశారు. మండల పశువైద్యాధికారి కిరణ్ దేశ్ పాండే, పశువైద్య సిబ్బంది వినీత,కళ్యాణి, సుధీర్, గంగాధర్, లక్ష్మి పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



రుద్రూర్: 18 ఏళ్ల నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఎల్వోలు సూచించారు. కోటగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీఎల్‌వోలు ఆయా బూతుల్లో ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. మండలంలోని ఎత్తోండ, ఎక్లాస్‌పూర్, లింగాపూర్, అడ్కాస్‌పల్లి గ్రామాల్లో తహసీల్దార్ గంగాధర్ పర్యటించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

పెన్షన్ రూ.10వేలకు పెంచాలి



బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ. 10వేలకు పెంచాలని వికలాంగుల జాతీయ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం నిజామాబాద్, కామారెడ్డి (ఉమ్మడి) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ రూ. 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించారని, ఆసరా లబ్ధిదారులను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలన్నారు. హామీల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్‌లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాయకులు బస్వరాజ్ పాటిల్, గైని రాములు, సాయిలు, కవిత, సంగప్ప, రాంపటేల్, నజీర్, కృష్ణ, గంగారాం, గోపాల్, సంగీత, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేతోనే సంక్షేమ పథకాలు

- ప్రజలు అధికారులకు సహకరించాలి
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు



రెంజల్‌లో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు



బోధన్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగానే సర్వే నిర్వహిస్తుందని, ఈ సర్వేలో ప్రజలు వెల్లడించిన వివరాలతోనే అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కొనసాగుతోంది. గత మూడురోజులుగా హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను సిబ్బంది నిర్వహించగా.. శనివారం నుంచి ప్రజల నుంచి వివరాల సేకరణ ప్రారంభించారు. ఈనేపథ్యంలో ఎన్యుమరేటర్లు ప్రజల నుంచి వివరాలు సేకరిస్తుండగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. బోధన్‌లోని ఆచన్‌పల్లి, రాకాసీపేట్, ఏకచక్రనగర్ కాలనీల్లో కొనసాగుతున్న సర్వేను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని, ఒక్క ఇళ్లు వదలకుండా, తప్పులు లేకుండా వివరాలు సేకరించాలన్నారు. సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో సర్వేను ఆర్డీవో రాజాగౌడ్, ఆలూర్‌లో తహసీల్దార్ రమేష్ పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. మాక్లూర్‌లో సర్వే తీరును నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ పర్యవేక్షించారు. ఆర్మూర్‌లో సర్వేను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యశ్రీనివాస్, కమిషనర్ రాజు పరిశీలించారు. రెంజల్‌లో సర్వేను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, కమిషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ విఠల్ ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తొలిరోజు తడబడిన ఎన్యుమరేటర్లు..

ఆర్మూర్ టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులను మొత్తం 150 బ్లాకులుగా విభజించగా.. 150 మంది ఎన్యుమరేటర్లను నియమించారు. వారు 15మంది సూపర్‌వైజర్ పర్యవేక్షణలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. ఒక్కో ఎన్యుమరేటర్ ప్రతిరోజు 8ఇళ్లకు వెళ్లి కుటుంబాల వివరాలు సేకరించాల్సి ఉంది. ఒక్కో కుటుంబానికి గంటకన్న అధికంగా సమయం పడుతున్నట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. పొలాలకు సంబంధించిన వివరాలు ఉంటే మరింత సమయం పడుతుందన్నారు. ఎన్యుమరేటర్లకు సహకులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



మోతెలో..



అంకాపూర్ గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజా గౌడ్



మాక్లూర్ మండల కేంద్రంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్ర కుమార్



ఆర్మూర్‌లో సర్వేలో భాగంగా ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు



బోధన్ పట్టణంలో..



సర్వేను పరిశీలిస్తున్న ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి



బుస్సాపూర్‌లో..

బీజేపీ నేతలు తరలిరావాలి

రెంజల్(బోధన్): రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పర్యటించనున్నారని మండల బీజేపీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా కందకుర్తికి తరలిరావాలని ఒక ప్రకటనలో కోరారు. గవర్నర్ పర్యటనలో భాగంగా త్రివేణి సంగమ పుష్కరక్షేత్రంలో నిర్వహించే గంగాహారతి కార్యక్రమంలో పాల్గొంటారని నాయకులు సంతోష్, కిషోర్, చుక్క రాజుగౌడ్ తెలిపారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న డాక్టర్ కేశవరావ్ బలిరాం హెగ్డేవార్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని శాపూర్ గ్రామానికి చెందిన జిల్లా బీఎస్‌పీ ఉపాధ్యక్షుడు కొమిరే సుధాకర్‌పై ఇటీవల దాడి చేసి, గాయపరిచిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బీఎస్‌పీ నాయకులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాలువిరగొట్టారు. ఈ విషయమై నందిపేట పోలిస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి నాలుగు రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోవడంల లేదని శనివారం వారు నందిపేటలో నిరసన తెలిపారు. నిందితులను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న వారిని సముదాయించారు. రెండు రోజుల్లో బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధ ర్నా విరమించారు. జిల్లా అధ్యక్షుడు సింగాడి పాండు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరడి ఈశ్వర్, నాయకులు సురేష్, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు





ఎడపల్లి(బోధన్): మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోగల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం అష్టమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని అష్టముఖి కోనేరులో భక్తులు స్నానమాచరించారు. భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లను ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధానార్చకులు కొండమాచార్యులు మాట్లాడుతూ.. అష్టమి శనివారం కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అష్టమికి కోనేరులో స్నానమాచరించారని తెలిపారు. అష్టముఖి కోనేరులో శనివారం అమావాస్య, అష్టమి రోజులలో పుణ్య స్నానాలు ఆచరిస్తే, అష్టకష్టాలు తొలగి ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆయన తెలిపారు. అలాగే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజాధికార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

■ ఘనంగా మహా పడిపూజ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బాలాజీ ఫంక్షన్‌లో శనివారం అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం స్వీకరించారు. క్షత్రీయ సమాజ్ కార్యదర్శి, గురుస్వామి బారడ్ గంగా మోహన్, గురు స్వామి నగేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

■ వైభవంగా గోపాష్టమి వేడుకలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం'గోపాష్టమి' వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోవులను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. అనంతరం గో విశిష్టత, గో ఆధారిత సామగ్రిపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ సభ్యులు. నందు, నిఖిల్, రవి, శ్రీను, ప్రేమ్, ప్రవీణ్, అజయ్ పాల్గొన్నారు.

■ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



రుద్రూర్: మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్ చాలీసా, శ్రీ రామరక్ష స్తోత్రం సామూహిక పారాయణం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమీపంలోని గోశాలకు వెళ్లి గోవుల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా



చేపూర్‌లో మాట్లాడుతున్న స.హ. చట్టం జిల్లా కన్వీనర్ ఆనంద్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి నసీం సుల్తానా అన్నారు. ఆర్మూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం న్యాయ దినోత్సవంలో బాగంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు తామనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పాటుపడాలని సూచించారు. పలు చట్టాలను వివరించారు. ప్రిన్సిపాల్ గంగామణి, న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

ఆర్మూర్‌టౌన్/పెర్కిట్: ఆర్మూర్‌లోని బాలికల వసతి గృహంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా న్యాయవాది ఆనంద్ న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణగౌడ్, సభ్యులు చిన్న రవికుమార్, ద్యాగ ఉదయ్, శ్రీధర్ రెడ్డి, గుర్రం విజయ్‌నంద్, హాస్టల్ వార్డెన్ జయశీల, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.


సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని కురుమ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డిలు పరామర్శించారు. సుమారు రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. నాయకులు అశోక్, పోతన్న, ఆశన్న, భూమన్న, సతీష్, ప్రభాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన ఎస్‌హెచ్‌ఓకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌హెచ్‌వో సత్య నారాయణగౌడ్‌ను శనివారం బీఆర్ ఎస్ నాయకులు సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సామాజిక సేవకుడు పట్వారి తులసి ఎస్‌హెచ్‌వోకు సన్మానించి బుద్ధ విగ్రహం అందజేశారు. నాయకులు పూజా నరేందర్, మీరా శ్రావణ్, ఈగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామ మాజీ సర్పంచ్ గడ్డల భూమేశ్వర్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. ముత్యంరెడ్డి, చిన్నారెడ్డి, శేషాద్రి, రాజన్న, నాగంపేట్ గంగాధర్, షరీఫ్, అకుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్దూ దినోత్సవం

రుద్రూర్: కోటగిరిలోని తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉర్దూ బాష ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఉర్దూ టీచర్లను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



వేల్పూర్: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, నాయకులు గుడాల మోహన్, టక్కరి గంగాధర్, లింగేశ్వర్, గంగభూమన్న, నెహ్రూ,అలీం, మోహన్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ మండలంలో..



బాల్కొండ: ముప్కాల్‌లో ఓ బాధిత కుటుంబానికి శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, డీసీసీ డెలిగెట్ జైడి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బాల్కొండ: మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద తారు రోడ్డు వేసిందుకు శనివారం మాజీ సీఎం కేసీఆర్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియామకం



వేల్పూర్: బాల్కొండ నియోజవర్గ అంబేడ్కర్ యువజనసంఘం అధ్యక్షుడిగా మండలంలోని అక్లూర్ గ్రామానికి చెందిన జిన్న జనార్దన్ నియమితులయ్యారు. బాల్కొండలో శనివారం జిల్లా అధ్యక్షుడు ఇత్వార్‌పేట్ లింగన్న ఆయనకు నియామక పత్రం అందజేశారు. అలాగే బాల్కొండ మండల అధ్యక్షుడిగా దేవతి రవి నియామకపత్రం అందుకున్నారు. గైని సంజీవ్‌థామస్, జయరాజ్, జిన్నా ప్రభాకర్, భోజన్న, వడ్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అందజేత

బోధన్‌టౌన్: పట్టణంలో గతంలో ఫోన్లను పాగొట్టుకున్న పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఐదుగురి ఫోన్లను రికవరీ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం సదరు బాధితులకు సీఐ వెంకట నారాయణ ఫోన్లను అందజేశారు.

చేపపిల్లల విడుదల



బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ చెరువులో శనివారం ప్రభుత్వం ఉచితంగ సరఫరా చేసిన చేప పిల్లలను ఏడీ అంజనేయులు, ఎంపీడీవో వనజ విడుద లచేశారు. గంగపుత్ర సంఘం నాయకులు నారాయణ, అంజి పాల్గొన్నారు.

సమాచారం..

నేటి నుంచి పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

పెర్కిట్: ఆర్మూర్ మండలం దేగాం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏఈ శ్రావణ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేగాంతోపాటు రాంపూర్, మిర్దాపల్లి గ్రామాల్లో ఈనెల 10నుంచి 13వరకు ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి 4గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 - క (తెలుగు)-11.45 3.05 6.25
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -9.45

స్క్రీన్-3 - లక్కీ భాస్కర్(తెలుగు)-10.00 1.15 7.30 10.45
బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.30

స్క్రీన్-4 - అమరన్ (తెలుగు) - 12.00 3.30 7.00 10.30



స్క్రీన్-2 అమరన్(తెలుగు)-10.00
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30
లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45

స్క్రీన్-3 సింగం అగైన్ (హిందీ)-10.50
భూల్ భులయ్యా (హిందీ)-2.00
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00
జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45
క(తెలుగు)-10.45

స్క్రీన్-4 భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25
బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05
సింగం అగైన్(హిందీ)-10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35
లక్కీ భాస్కర్(తెలుగు)-1.30
క(తెలుగు)- 4.30 10.30
జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30

స్క్రీన్-3 అమరన్ -10.20, 4.20, 10.35
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30
లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ -12.00,6.45, 10.15
క(తెలుగు)-3.30

లలితామహల్ దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్ అమరన్ (తెలుగు)
విజయ్ క (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		

- నిజామాబాద్ బిజినెస్